ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

2-12-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 304 పేజీలు: 8+16 వెల: 6.50

కన్నడ సీరియల్ నటి శోభిత శివన్న ఆత్మహత్య 3

అక్రమ వలసదారులకు అమెరికాలో విడిది! 5



## కోతుల బెడదతో రైతుకు దడ

పంటలు చేతికందే దశలో చిదిమేస్తున్న వానరాలు

జామ, మామిడి, బొప్పాయి, దానిమ్మ రైతులకు తీవ్ర నష్టం

అడవులు తగ్గిపోయి జనారణ్యంలో సృష్టిస్తున్న బీభత్సం

మర్కటాల సమస్యలకు సత్వర చర్యలు తీసుకోవాలంటున్న రైతులు



**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** విశ్వాసం వ్యక్తికి అద్భుతమైన ఉత్తేజాన్ని ఇస్తుంది. కార్యోన్ముఖుణ్ణి చేస్తుంది. ఎన్ని అపజయాలు ఎదురైనా ఎన్ని ఎదురుదెబ్బలు తగిలినా విశ్వాసం ఉన్న వ్యక్తి తొణకడు, బెణకడు, బెదరడు. ముందుకు సాగిపోతూనే ఉంటాడు. అదే వ్యక్తికి విశ్వాసం >>2



## 9 నుంచి అసెంబ్లీ

అదే రోజు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు1:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలపై తీవ్ర ఆసక్తి నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఈ నెలతో సంవత్సరం పూరినత చేసుకోవడంతో ఆసెంబ్లీ సమావేశాల ఏర్పాటుపై ప్రభుత్వం సన్నద్ధమైంది. ఈనెల 9 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వ సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకుంది. అయితే అదే రోజు సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళా శక్తి గ్రూప్‌లు పాల్గొననున్నాయి. అయితే అదే రోజు ఉదయం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభించుకుని సభను వాయిదా వేయనున్నారు. సాయంత్రం 4 గంటల ప్రాంతంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ >>2

## పులొచ్చె.. పులి!

యువతిపై దాడి ఘటనతో కలకలం



మహారాష్ట్ర నుంచి జనావాసాల్లోకి వచ్చినట్లు ఆనవాళ్లు

రాష్ట్రంలో నాలుగేళ్లలో నలుగురి మృతి

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** తెలంగాణలో మళ్లీ పులుల సంచారం కలకలం రేపుతోంది. మహారాష్ట్ర అడవుల నుంచి వస్తున్న పెద్ద పులులు మనుషులపై దాడులు చేస్తూ చంపేస్తున్నాయి. తాజాగా కుమ్రం భీం జిల్లా గన్నారం అటవీ ప్రాంతంలో పెద్దపులి దాడిలో యువతి మృతి చెందడంతో ఆ జిల్లా ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. యువతి మెడ కొరికి చంపిన ఘటనపై అటవీ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. కుమ్రం భీం జిల్లాలో రెండు పులులు ఉన్నప్పటికీ మనుషులపై దాడి చేసిన ఘటనలు గతంలో ఎప్పుడూ లేవనీ, తాజాగా యువతి మెడ కొరికి తీవ్రంగా గాయపర్చడం, ఈడ్చుకెళ్లే ప్రయత్నం చేయడం చూస్తే మనిషిరక్తం మరిగిన పులిగా ఆ శాఖ అధికారులు భావిస్తున్నారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణలోకి పెద్దపులి ప్రవేశించినట్లు అనుమానిస్తున్నారు. ఘటన జరిగిన ప్రాంతానికి 20 కి.మీ.ల దూరంలోనే మహారాష్ట్ర ఉండటం, అడవి నుంచి దాదాపు 6 కి.మీ.ల దూరం నుంచి పులి జనావాసాల్లోకి వచ్చినట్లు ఆనవాళ్లు లభిచండం అధికారుల అనుమానానికి బలం చేకూరుస్తోంది. మహిళను చంపిన పులి పాదముద్రలను గుర్తించిన అటవీ అధికారులు వాటి ఆధారంగా దానికి రెండున్నరేళ్ల వయసు ఉంటుందని అంచనా వేశారు. ఇదిలా ఉండగా, సాధారణంగా పెద్దపులులు ఆడతోడు కోసం లేదంటే కొత్త ఆవాసం కోసం మరో ప్రాంతానికి వలస వెళతాయని అటవీ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. రెండేళ్ల వయసు దాటాక తల్లి నుంచి విడిపోయి కొత్త ప్రాంతంలో ఆవాసం ఏర్పాటు చేసుకుంటాయనీ, ఈ సమయంలో ఒక ప్రాంతంలో పులుల సంఖ్య >>2



ఆదివారం హైదరాబాద్‌లో మీడియాతో సిఎం రేవంత్. చిత్రంలో మంత్రి దామోదర రాజనర్సింహ

## సంక్రాంతి తర్వాత 'రైతు భరోసా'

మరో తీపికబురు అందించిన ప్రభుత్వం

ఏ మారీచులు అడ్డుపడినా అమలు తథ్యం: సిఎం రేవంత్

వచ్చే అసెంబ్లీలో విధివిధానాలపై చర్చిస్తాం

కెసిఆర్ చేసిన రూ.7లక్షల కోట్ల అప్పుకు ప్రతినెలా రూ.6,500 కోట్ల వడ్డీ చెల్లిస్తున్నాం

మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు1:** రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో తీపికబురు అందించింది. సంక్రాంతి తర్వాత రైతుభరోసా నిధులు జమచేస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. రైతు భరోసా విధివిధానాల పైన మంత్రివర్గ ఉప సంఘం వేశాం. డిసెంబర్‌లో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో రైతు భరోసా విధి విధానాలపై చర్చించి ఖరారు చేస్తామన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. పాలమూరులో జరిగిన రైతు పండుగలో వేలాది మంది రైతులు పాల్గొని ఆశీర్వాదం ఇచ్చారు.. రైతుల ఆశీర్వాదం ప్రభుత్వానికి గొప్ప శక్తి ని ఇచ్చిందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 568 రైతు వేదికల నుంచి లక్షలాది మంది రైతులు రైతు పండుగలో పాల్గొన్నారని తెలిపారు. రైతు పండుగ విజయంతో మిగతా 9ఏళ్ల కూడా అన్ని కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహిస్తామనే నమ్మకం కలిగిందన్నారు. వాస్తవాల ప్రాతిపదికన మా ప్రభుత్వం భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకుంటోందని తెలిపారు. రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్ తో 69వేల కోట్ల అప్పులతో తెలంగాణను కేసీఆర్‌కు అందిస్తే, పదేళ్ల తర్వాత రూ.7 లక్షల అప్పులతో రాష్ట్రాన్ని తమకు అప్పగించారని విమర్శించారు. ఏడు లక్షల కోట్ల అప్పు పైన నెలకు రూ.6,500 కోట్ల మిత్తి చెల్లించే పరిస్థితి ఉందన్నారు. ఏడు లక్షల కోట్ల >>7



## తుఫాను మబ్బులు

రైతుల్లో ఆందోళన

**హైదరాబాద్, డిసెంబరు 1,ప్రభాతవార్త:** ఫెయింజల్ తుఫాను కారణంగా ఆకాశంలో కారు మబ్బులు కమ్ముతుంటే కర్షకుల్లో ఆందోళన పెరిగింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంటనువిక్రయించుకొనేందుకు రాష్ట్రంలోని 7572 కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడిగాపులు కాస్తున్న వేళ నారయణపేట 0.5, ఆదిలాబాద్0.3 కామారెడ్డి 0.2 వికరాబాద్ వనపర్తి, మహబూబ్‌నగర్, జిల్లాలతో అనేక ప్రాంతాలలో అతి తక్కువ వర్షపాతం 0.1 మి.మి నమోదుఅయింది.ఇప్పటి వరకు బట్ట తడుపు చినుకులు చిలకరించినా రైతులు ఎక్కడ అత్యధిక వానపడి తమ ధాన్యం కొట్టుకొని పోతుందో తడుస్తుందో అని ఊపిరిబిపట్టకొని దేవుడిదే భారంగా అనిశ్చితితో కొట్టుమిట్టాడుతున్నారు. తెలంగాణలో వానాకాలం సీజన్‌లో దాదాపు లక్షా50వేల మెట్రిక్ టన్నుల మేరకు దిగుబడి వస్తుందని అంచన వేశారు. ఇందులో60శాతం మేరకు సన్నాలు సాగుచేశారు. ఇప్పుడు మబ్బులు పట్టడంతో స్టాండింగ్ క్రాప్ ఎక్కడ రంగుమారుతుందో అని రైతాంగం ఆందోళన చెందుతున్నారు.

## మన్యంలో పేలిన తూటా..

ఏడుగురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్

ఇల్లెందు, నర్సంపేట ఏరియా దళ కమాండర్ భద్రు మృతి

దద్దరిల్లిన ఏటూరు నాగారం అటవీప్రాంతం



ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టు

**ములుగు జిల్లా క్రైమ్, ప్రభాతవార్త:** గత కొన్నిరోజులుగా తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతంలో అలజడి నెలకొంది. ఈ క్రమంలో వాజేడు మండలం పెనుగోలు గ్రామానికి చెందిన ఇద్దరు ఆదివాసీ యువకులను ఇన్ఫార్మర్ల నేపంతో మావోయిస్టుల హత్య చేసిన ఘటన పాతకులకి విధితమే.. దీనితో బలగాలు అప్రమత్తం అయ్యాయి. గ్రేహౌండ్స్,యాంటీ మావోయిస్టు స్క్వాడ్ బృందాల క్యాబింగులు ఒక వైపు, మావోయిస్టుల వారోత్సవాలు మరో వైపు జరుగనున్న నేపథ్యంలో మన్యం చిగురుటాకుల వణికిపోతుంది. అటవీ సమీప ప్రాంతాల పల్లెల్లో ప్రజలకు ప్రశాంతత కరువైంది.పీఎల్ జీఏ ఆవిర్భవించి 24 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా డిసెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు వార్షికోత్సవాలు జరుపుకోవాలని మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.ఏజెన్సీలో ఏ క్షణం ఏమి జరుగుతుందో అని అనుక్షణం భయం గుప్పెట్లో ప్రజలు ఉన్నారు.ఈ క్రమంలో ఏటూరునాగారం చల్పాక అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్ ఘటనతో మన్యం మరో మారు ఉలిక్కిపడింది.

**జనజీవన స్రవంతిలో కలిస్తే అండగా ఉంటాం: జిల్లా ఎస్పీ డాక్టర్.శబరిష్ ఐపిఎస్**

ములుగుజిల్లా వాజేడు మండలం పెనుగోలు కాలనీలో తేదీ: 23-11-2024న ఇద్దరు అమాయక ఆదివాసులు ఊయకే.రమేశ్,ఊయకే.అర్జున్‌లను మావోయిస్టులు హత్య చేసిన తరువాత ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ములుగు జిల్లా పోలీస్ బృందం మావోయిస్ట్ పిఎల్‌జి ఏ వారోత్సవాలలో భాగంగా ఈ రోజు ఉదయం 6.18 గంటల సమయంలో పూల కొమ్మ అటవీ ప్రాంతంలో పెట్రోలింగ్ చేస్తుండగా సుమారు 12 నుండి 13 మంది ప్రభుత్వ నిషేదిత సిపిఐ మావోయిస్టులు ఆలివ్ గ్రీన్ దుస్తులు ధరించి ఉన్నారు. పోలీసులను చూసి వారి వద్ద ఉన్న మారణాయుధాలతో పోలీసులను చంపాలనే ఉద్దేశంతో కాల్పులు ప్రారంభించగా, పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకొని వారిని లొంగిపొమ్మని పదే పదే హెచ్చరికలు చేసిన మావోయిస్టులు వినకుండా కాల్పులు జరుపుచుండగా పోలీస్ వారు తమ ఆత్మరక్షణలో భాగంగా ఎదురు కాల్పులు జరిపినారు. కొంత సమయం తర్వాత తగిన జాగ్రత్తలు తీసుకొని పోలీస్ వారు సంఘటన స్థలంలో పరిశీలించగా ఏడుగురు సిపిఐ మావోయిస్ట్ పార్టీ తెలంగాణ క్యాడర్ కి చెందిన జె ఎఫ్ డబ్ల్యూ బి డివిసి సభ్యులు 1) కుర్సం మంగు అలియాస్ బద్రు అలియాస్ పాపన్న, రాష్ట్ర కమిటీ సభ్యుడు, 2) ఏగోలపు మల్లయ్య అలియాస్ కోటి, జిల్లా కమిటీ సభ్యుడు, 3) జమున, ఏరియా కమిటీ సభ్యురాలు4)కరుణాకర్, ఏరియా కమిటీ సభ్యులుగా గుర్తించినాము. మృతి చెందిన మిగతా ముగ్గురు పార్టీ సభ్యులను గుర్తించాల్సి ఉంది. సంఘటన స్థలం నుండి రెండు ఏకె47, ఒక జి3, ఒక ఇన్సాస్, ఒక 303 రైఫిల్, ఒక సింగిల్ షాట్, ఒక తపంచా మరియు కొన్ని కిట్ బ్యాగ్ లు, మావోయిస్ట్ విప్లవ సాహిత్యం,కొంత సామగ్రిని >>2

## 6 అబద్ధాలు.. 66 మోసాలు

రేవంత్ సర్కార్‌పై బిజెపి చార్జ్ షీట్

గ్యారంటీల పేరుతో గారడి

కాంగ్రెస్ పాలనలో ఏ వర్గానికి సంతోషమే లేదు

విజయోత్సవాల పేరిట కోట్లల్లో ఖర్చు

సిఎం రేవంత్‌పై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధ్వజం



చార్జిషీటు విడుదల చేస్తున్న కిషర్‌రెడ్డి, అరుణ, రఘునందన్

**హైదరాబాద్, డిసెంబరు 1 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. విజయోత్సవాల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. హామీలు నెరవేర్చకుండా సంబురాలు చేసుకోవడమేంటని ప్రశ్నించారు. ఆదివారం సోమాజిగూడలోని ఓ హోటల్‌లో కాంగ్రెస్ గ్యారెంటీలపై చార్జ్‌షీట్‌ను బిజెపి నేతలు విడదుల చేశారు. కాంగ్రెస్ గ్యారెంటీల గారడీ 6 అబద్ధాలు, 66 మోసాల పేరుతో చార్జ్‌షీట్‌లో వివరించారు. ఈ చార్జ్‌షీట్ కార్యక్రమంలో ఎంపిలు డికె అరుణ, రఘునందన్‌రావు, ఈటల రాజేందర్, బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యేలు, ఎంపిలు, సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. వంద రోజుల్లో గ్యారెంటీలు అమలు చేస్తామని మాట తప్పారని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని యేడాది కాలంలో నెరవేర్చలేదని ఆక్షేపించారు. కాంగ్రెస్ విజయోత్సవాలు >>2

## 'మహా'ప్రతిష్టంభన

తెరపైకి మరో డిప్యూటీ

**ముంబయి, డిసెంబరు 1:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవిపై ఎవరిపేరు వస్తుందన్నది ఇప్పటికీ ఉత్కంఠగానే మారుతున్నా రోజు రోజుకూ కొత్తముఖాలు తెరపైకి వస్తున్నాయి. పూణె ఎంపి ప్రస్తుత కేంద్ర సహాయ మంత్రిమురళీధర్‌మోమోల్‌పేరు చక్కర్లు కొట్టింది. అయితే బిజెపిలో అత్యధికశాతం ఫడ్నవిస్‌కే మద్దతు పలుకుతుండగా మరాఠా ఓటుబ్యాంకుకోసం షిండేను కాదని ఇవ్వాలంటే బిజెపి హైకమాండ్ వెనుకంజవేస్తున్న సంగతి తెలిసిందే. ముందున్న బృహన్‌ముంబయి మున్సిపల్ ఎన్నికల్లో షిండే సామాజికవర్గమే ప్రధాన భూమికి పోషిస్తుందని అందువల్ల షిండేను కించపరిస్తేఫలితాలు తీవ్రంగా ఉంటాయని భావిస్తోంది. దీనికితోడు ఇప్పటికే షిండేసేననాయకులు తమ నాయకుడిని పొమ్మన >>2



పెరేడ్‌గ్రౌండ్‌లో మాలల సింహ గర్జనకు భారీగా తరలివచ్చిన జనం

## మాలలపై దుష్ప్రచారం సహించం

ఇడి దాడులు జరిగినా వెనక్కి తగ్గలేదు: ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

వర్గీకరణ పేరుతో మాల మాదిగల మధ్య ఐక్యత దెబ్బ తీసే కుట్ర: ఎంపి మల్లు రవి

పెరేడ్‌గ్రౌండ్‌లో మాలల సింహ గర్జనకు భారీగా తరలివచ్చిన జనం



ఆదివారం సింహ గర్జనలో అభివాదం చేస్తున్న వివేక్, వినోద్ తదితరులు

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** మాలలపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మాలలపై దుష్ప్రచారం చేస్తే సహించమని సీనియర్ కాంగ్రెస్ నేత, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి హెచ్చరించారు.మాలలు అంతా ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. మాలలు తక్కువగా ఉన్నారని ఇన్నాళ్లు భావించారు.ఈ సభకు వచ్చిన జనమే అలాంటి వాళ్లకు చెంపపెట్టులాంటిదన్నారు. ఆదివారం హైదరాబాద్, పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన మాలల సింహ గర్జన సభలో ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ 'రాజకీయ పార్టీల్లో మాలల పట్ల చిన్నచూపు ఉంది. అలాంటి రాజకీయ పార్టీలకు చెంపపెట్టు మన ఈ మాల సభ.మంత్రి పదవి కోసం మాలల పోరాటం చేస్తున్నామని కొందరు అంటున్నారు. కానీ తెలంగాణ కోసం కొట్లాడిన వ్యక్తిని. పదవుల కోసం ఆరాటపడే వ్యక్తిని కాదు.గతంలో కేసీఆర్ వ్యతిరేకంగా పోరాటం చేస్తే. ఎన్నో పదవులు ఇస్తాం అంటూ ఆఫర్ వచ్చాయి. కానీ అన్నింటినీ తృణపాయంగా విడిచి పెట్టానని' చెప్పారు. మాలల కోసం పోరాటం చేస్తోన్న తనపై ఈడీ దాడులు చేసిన వెనక్కి తగ్గలేదని తేల్చిచెప్పారు. మాలల బలమేమిటో ఈ సభ ద్వారా నిరూపించుకున్నాం' అన్నారు. దళిత సమాజం గురించి అంబేద్కర్ ఆలోచించారు. తన తండ్రి కాకా వెంకటస్వామి దళితుల కోసం పోరాటం చేశారు.అందులో మాల, మదిగ చూడలేదు. ఇప్పుడు కాకా అడుగు జాడల్లోనే నేను నడుస్తున్నానని అన్నారు.మీ అందరికి మేము అండగా ఉన్నామని మాలలకు భరోసో కల్పించారు. మాలల సింహ గర్జన మీటింగ్ను ఎంతో మంది అవహేళన చేశారు, కానీ సొంత ఖర్చులతో వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున >>2

## చంచల్‌గూడ జైలుకు అవినీతి నికేష్

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** అక్రమాస్తుల కేసులో ఎసిబి అధికారులు అరెస్టు చేసిన నీటి పారుదల సస్పెండెడ్ అసిస్టంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ నికేష్ కు మార్కు నాంపల్లి ఎసిబి కోర్టు న్యాయమూర్తి 2వారాల రిమాండు విధించారు. శనివారం నాడు నికేష్ కుమార్ అక్ర మాస్తులను ఎసిబి గుర్తించడంతెలిసిందే.అధికారికంగా 17.73 కోట్ల రూపాయల అక్రమా స్తులను ఎసిబి అధికారులు గుర్తించి వాటిని జప్తు చేయడం విదితమే. శనివారంతెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు మొత్తం 19 చోట్ల సోదాలు నిర్వహించి అక్రమాస్తుల చిట్టాను ఎ సిబి అధికారులు రట్టుచేశారు. ఈ ఆస్తులు బహిరంగ మార్కెట్లో 200 కోట్ల రూపాయల వరకు వుంటుందని అధికారులు భావిస్తున్నారు.కాగా ఆదివారం ఉదయం నికేష్ కుమార్‌ను ఎసిబి కోర్టుల న్యాయమూర్తి ఇంట్లో హాజరు పరచగా నిందితుడికి రిమాండు విధిస్తూ ఆయన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం నికేష్‌ను చంచల్‌గూడకు తరలించారు.

